ఎమ్మెల్సీ పోచంపల్లిని కలిసిన నాయకులు

ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

లింగాలఘనపురం, ఫిబ్రవరి 20 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో కలిశారు. జీడికల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితోపాటు నాయకులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. పోచంపల్లి మాట్లాడుతూ తన నిధుల్లో ఎక్కువ భాగం జీడికల్ ఆలయానికే కేటాయిస్తున్నానని తెలిపారు. పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లంపెల్లి నాగేందర్, బూడిద జయరాజేశ్వర్‌గౌడ్, బొల్లంపెల్లి మహేందర్, ఉప్పల మధు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ, గురుకుల పాఠశాల తనిఖీ

జఫర్‌గఢ్ సీహెచ్‌సీలో మాట్లాడుతున్న పింకేశ్‌కుమార్

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 20 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌సీలో ఓపీ, మందుల పంపిణీ, ఉద్యోగుల హాజరు రికార్డులను ఆయన పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్య సిబ్బంది రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయన సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో హాజరు రిజిస్టర్, మెనూ పరిశీలించారు. తిమ్మంపేటలో జీపీ భవనాన్ని, డంపింగ్ యార్డును పరిశీలించారు. జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీపీవో రంగాచారి, వైద్యాధికారి సుగుణాకర్‌రాజు, జడ్పీటీసీ ఇల్లందుల బేబీశ్రీనివాస్, డీటీ హరిప్రసాద్, ఆర్ఐ అనిల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సులు నడపాలి

పాలకుర్తి, ఫిబ్రవరి20 : మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు పాలకుర్తి నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని పలువురు కోరారు. పర్యాటక ప్రాంతమైన ఇక్కడి నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో మేడారం వెళ్తారని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పాలకుర్తి నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తే ఉపయోగంగా ఉంటుందని అధికారులను కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగోట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి కంచనపల్లి మొగిలి, తండ్రి: సోమయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

గ్రామ పంచాయితి: రంగాపురం, ఇంటి నెం. 3-18కు చెందిన విస్తీర్ణం: 186 చ.గ.లు, సరియగు 155.49 చ.మీ.లు ఖాళీ స్థలంలో నిర్మితమైన ఆర్.సి.సి. ఇల్లు కట్టుబడి 283 చ.అ.లు, హద్దులు: తూర్పు: గ్రామ పంచాయితి సి.సి. రోడ్డు, పడమర: గ్రామ పంచాయితి సి.సి. రోడ్డు, ఉత్తరం: గ్రామ పంచాయితి సి.సి. రోడ్డు, దక్షిణం: కంచనపెల్లి శ్రీనుగారి ఇల్లు, హద్దులుగా గల ఇల్లు మరియు ఖాళీ స్థలం గ్రామ పంచాయితీ రంగాపురం, రెవన్యూ గ్రామము: రంగాపురం, రెవెన్యూ మండలం: కొడకండ్ల జనగాం, జిల్లా వ. జిల్లా ప్రజా పరిషత్తు, కొడకండ్ల సబ్ రిజిస్ట్రారు, వరంగల్ జిల్లా రిజిస్ట్రారు గారి పరిధిలో ఉన్నది.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

హెడ్ ఆఫీస్: వరంగల్ — ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 28.02.2024 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు** ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
నల్లబెల్లి	73197642906	పప్పు సుధాకర్, ఇం.నెం. 1-88, నల్లబెల్లి, వరంగల్
నల్లబెల్లి	73198035911	బొడ్డల సమ్మయ్య, ఇం.నెం. 5-65, నల్లబెల్లి, వరంగల్
రేగొండ	73198480419	నుండిబోయిన శంకర్, ఇం.నెం. 2-167, లింగాల, రేగొండ, భూపాలపల్లి
రేగొండ	73199242043	సుమ్మడి రాజమ్మ, ఇం.నెం. 1-42, రేగొండ, భూపాలపల్లి
హంటర్ రోడ్, కొత్త క్యాంపెల్	73196301885	మార్తా రమ్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హంటర్ రోడ్, కొత్త క్యాంపెల్	73198079528	మార్తా రమ్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హంటర్ రోడ్, కొత్త క్యాంపెల్	73205049066	మార్తా రమ్మిక, ఇం.నెం. 16-3-835/1/A, వరంగల్
హనమకొండ	73198100697	సదువల అనిత, ఇం.నెం. 3-189/1, సంగెం, వరంగల్
హనమకొండ	73206263147	సదువల అనిత, ఇం.నెం. 3-189/1, సంగెం, వరంగల్
నెక్కొండ	73198194734	పాదిల్లా మానిక, ఇం.నెం. 2-164, సాయి రెడ్డి పల్లి, వరంగల్
నెక్కొండ	73197839935	బడావత్ రజిత, 4-45 రెగులతాండ, రెడ్డవాడ, వరంగల్
గార్ల	73195039431	తిప్పరపు రుతు, ఇం.నెం. 1-15, కొత్త పోచారం, గార్ల

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కార్డుతో EMD క్రింద **రూ.10,000/-లు తేది: 28.02.2024 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు** పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటాదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 20.02.2024 — సం/- రీజనల్ మేనేజర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

దస్తావేజులు పోయినవి

★శ్రీ పొన్నం మహేష్, తండ్రి: పొన్నం కుమారస్వామి, నివాసం: వర్ధన్నపేట, మండలం వర్ధన్నపేట, జిల్లా: వరంగల్ గారికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ దస్తావేజులు 01-02-2024 రోజున ఇల్లు మార్పిడి చేస్తున్న తరుణంలో బీరువా, ఇంటి సామానులు తరిలిస్తున్న క్రమంలో పోయినవి. దస్తావేజు నెం. 15361/2021. కావున ఎవరికైనా దొరికితే తమకు అప్పగించగలరని మనవి చేస్తున్నాం. సెల్: 9059403582 కు సమాచారం ఇవ్వగలరని కోరుతున్నాం. NTW-00

CHANGE OF NAME

★I, JUVERIA GOUHAR, W/o. MOHAMMED ZAKIUDDIN, R/o. H.No. 7-8-103/1, Machili Bazar, Hanamkonda, Warangal, Hanumakonda-506001, T.S., India. I have changed my name to JUVERIA GOUHER and solemnly declare. NTW-00

PLOT FOR SALE

★ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్‌లో KTK-8 ఇంక్లైన్ రోడ్డుకు 450 చ.గ.ల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. ఆసక్తిగల వారు సంప్ర. సెల్ నెం. 7815846353. NTW-321425

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జనగామలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధీరత్వానికి ప్రతీక సంత్ సేవాలాల్

- జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి
- ఘనంగా సేవాలాల్ జయంతి

జనగామ, ఫిబ్రవరి 20 (నమస్తే తెలంగాణ) : దేశంలోని అసంఘటిత బంజారాలను ఐక్యం చేయడంలో బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ ప్రధాన భూమిక పోషించి ధీరత్వానికి ప్రతీకగా నిలిచారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్స్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. మున్సిపల్ కౌన్సిలర్ వాంకడోత్ అనిత అధ్యక్షతన జరిగిన వేడుకల్లో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, నిర్వహణ కమిటీ కన్వీనర్, డీఏవో వినోద్‌కుమార్, జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు గిరబోయిన భాగ్యలక్ష్మి, పోకల జమున, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ శాంతి, సమైక్యత, అహింసను బోధిస్తూ బంజారాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. బంజారాల ప్రధాన కోరికైన బంజార భవన్ మంజూరుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం సేవాలాల్ జయంతిని బంజార భవన్‌లో జరుపుకుందామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్‌నాయక్, వాసు, నాగేందర్, చందునాయక్, ధర్మభిక్షం, రవి, లచ్చిరాం, సురేశ్, శంకర్, దేవి, మంగమ్మ, బుజ్జమ్మ, జ్యోతి, సరస్వతి, విమల పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే బంజారాలకు గుర్తింపు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్ : బంజారాలను గత ప్రభుత్వాలు ఓట్ల కోసం వినియోగించుకుంటే కేసీఆర్ పాలనలో వీరికి స్వర్ణయుగం ఏర్పడిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆర్డీవో వాసం రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో అన్ని మతాలు, సంస్కృతులను గౌరవించుకోవాలనే లక్ష్యంతో బతుకమ్మ, రంజాన్, క్రిస్మస్ పండుగలను గత సీఎం కేసీఆర్ అధికారికంగా నిర్వహించారని గుర్తు చేశారు. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన సంత్ సేవాలాల్ మహరాజ్, జ్యోతిరావు పూలే వంటి మహానుభావుల జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారని కడియం తెలిపారు. బంజారాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి జీపీ భవనాలకు రూ.25 లక్షల చొప్పున మంజూరు చేశారని వివరించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో బంజార భవనం ఏర్పాటుకు రూ.2 కోట్ల చొప్పున మంజూరు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌కు సైతం నిధులు మంజూరయ్యాయని, దీనికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని కడియం అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గుర్రం రాజు, గన్ను నర్సింహులు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్యా రాజేశ్ నాయక్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, మాజీ జడ్పీటీసీ స్వామినాయక్, చిల్పూరు మండల అధ్యక్షుడు రమేశ్‌నాయక్, నాయకులు వెంకటేశ్‌నాయక్, ధరావత్ రాజునాయక్, దర్గానాయక్, హేమానాయక్, భూక్యా హుస్సేన్‌నాయక్, బానోత్ వ సంత్‌నాయక్, దేవేందర్, సత్యం పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

జనగామ రూరల్ : ఎర్రకుంట తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లంబాడీ హక్కుల పోరాట సమితి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామన్ననాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహానేత సేవాలాల్ అన్నారు. సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు బొల్లం శారద, మాజీ సర్పంచులు గుగులోత్ మంజుల, శంకర్‌నాయక్, నాయకులు హరి, బాలు, నరసింహ, రాజు, భిక్షపతి, సోమన్న, కొమురెల్లి, శివ పాల్గొన్నారు.

వృద్ధురాలి పుస్తెలతాడు చోరీ

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 20 : వృద్ధురాలి మెడలోని బంగారు పుస్తెల తాడును గుర్తుతెలియని వ్యక్తి అపహరించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రఘునాథపల్లిలో మంగళవారం బొమ్మినేని వినోద తన ఇంటి ముందున్న బండపై కూర్చుంది. ఈ క్రమంలో కడిపి కొండ వైపు నుంచి గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చి వినోద కాళ్లకున్న వెండి పట్టీలను లాగాడు. దీంతో వినోద పడిపోవడంతో ఆమె మెడలోని మూడున్నర తులాల బంగారు పుస్తెల తాడును లాక్కెళ్లాడు. ఈ ఘటనలో వినోద తీవ్రంగా గాయపడిందని ఎస్సై మహేందర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

హైనా దాడిలో మూడు గేదెలు మృతి

చిల్పూరు, ఫిబ్రవరి 20 : హైనా దాడిలో మూడు గేదెలు మృతి చెందాయి. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని మల్కాపూర్‌కు చెందిన చింతల రవి, నాగారపు గట్టయ్య, భూక్యా బాలుకు చెందిన గేదెలపై సోమవారం రాత్రి ఏదో జంతువు దాడి చేయగా మృతి చెందినట్లు మంగళవారం ఉదయం గుర్తించారు. బాధిత రైతులు మండల పశు వైద్యాధికారి డాక్టర్ అన్వేశ్, ఫారెస్ట్ అధికారులకు సమాచార మిచ్చారు. వారు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హైనా దాడి చేయడంతోనే గేదెలు మృతి చెందాయని స్టేషన్‌ఘన్‌పూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండీ జరీనాబేగం తెలిపారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 20 : మండలంలోని తమ్మడపల్లి(జీ)కి చెందిన ఆమంచ మురళికి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌వోసీ చెక్కును ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం అందించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో లబ్ధిదారుడికి అందజేశారు. బాధితుడి కు టుంబ సభ్యులు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆ మంచ మురళి నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేశారని తెలిపారు. ఎల్‌వోసీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చిలువేరు శివయ్య, బీఆర్ఎస్ నాయకుడు రాజు పాల్గొన్నారు.

కారు బోల్తా పడి యువకుడి మృతి

చిల్పూరు, ఫిబ్రవరి 20 : కారు బోల్తాపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చిన్నపెండ్యాల సమీపంలో జరిగింది. స్థానిక ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. రాజవరం గ్రామానికి చెందిన వరికుప్పల నాగరాజు (30) మంగళవారం తెల్లవారుజామున కారులో వెళ్తుండగా చిన్నపెండ్యాల శివారు రేణుకాఎల్లమ్మ ఆలయ సమీపంలో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో నాగరాజు మృతి చెందగా, మరొకరి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై తెలిపారు.

కులం పేరుతో దూషించిన నలుగురిపై కేసు నమోదు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 20 : కులం పేరుతో దూషించిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోమల్లకు చెందిన మేకల నరేందర్ ఖిలాషాపురంలో గాడె మల్లికాంబ వద్ద రెండెకరాల 20 గుంటల వ్యవసాయ భూమిని గత సంవత్సరం కొనుగోలు చేశాడు. దీన్ని జీర్ణించుకోలేని జిట్టె కొమురయ్య, శోభ, రాజు, కంబాల సాంబరాజు దూషించారు. 'మా పక్కనే ఉన్న వ్యవసాయ భూమిని ఎందుకు కొన్నావు..' అని కులం పేరుతో దూషించి రాళ్లతో దాడి చేశారు. బాధితుడు నరేందర్ ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

డీఆర్డీవో మొగులప్ప

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో మొగులప్ప

బచ్చన్నపేట, ఫిబ్రవరి 20 : ప్రభుత్వం అందించే సహకారంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్డీవో మొగులప్ప సూచించారు. ప్రధాన మంత్రి ఫుడ్ మైక్రో ఎంటర్‌ప్రైజెస్(పీఎంఎఫ్ఎంఈ) లబ్ధిదారులకు మూడు రోజుల శిక్షణలో భాగంగా రెండో రోజు మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులు స్వయం సమృద్ధితో ముందుకు సాగాలన్నారు. పిండిగిర్ని, కారం పొడి, అల్లం పేస్టు వంటి ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయించాలన్నారు. తద్వారా ఆర్థికంగా బలపడవచ్చని సూచించారు. ఆహార పదార్థాల పరిశ్రమలు స్థాపించి కొంతమందికి ఉపాధి కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం అనిల్‌కుమార్, ఏపీఎం కొత్తపల్లి నాగేశ్వర్‌రావు, మాస్టర్ ట్రైనర్ అజయ్, సీసీ సత్యనారాయణ, తిరుమల, నర్సింహులు, విజయలక్ష్మి, బంటు రవి పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు : ఏసీపీ

హైవేపై బారికేడ్లను పరిశీలిస్తున్న ఏసీపీ దామోదర్‌రెడ్డి

జనగామ రూరల్, ఫిబ్రవరి 20: మేడారం జాతర నేపథ్యంలో వరంగల్-హైదరాబాద్ హైవేపై ప్రయాణికులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జనగామ ఏసీపీ దామోదర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెంబర్తిలో యూటర్న్ వద్ద ప్రమాదాలు జరగకుండా మంగళవారం పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి మేడారం వెళ్లే ప్రయాణికుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని ఏసీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాలను వినియోగించుకోవాలి

పాలకుర్తి, ఫిబ్రవరి 20: వేసవిలో ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని సెకండ్ ఎస్సై లింగారెడ్డి కోరారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వర్‌రావు ప్రధాన కార్యదర్శి జోడు యాకన్న, కోశాధికారి గజ్జి సంతోష్‌కుమార్, బజ్జూరి వేణుగోపాల్, పన్నీరు సారంగపాణి, ఎండీ అబ్బాస్‌అలీ, తాళ్లపల్లి ఉప్పలయ్య మహేందర్ పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 20 : మండలంలోని కూనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్ మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందుతున్నదన్నారు. విద్యార్థులకు క్రీడలు, వ్యాస రచన పోటీల్లో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో దాతలు ముచ్చ భాస్కర్‌రెడ్డి, చేగొండ నరహరి, పల్లె రాజిరెడ్డి, సురేశ్, మాజీ సర్పంచ్ ఇల్లందుల కుమార్ పాల్గొన్నారు.

'కొమ్మూరి' వ్యాఖ్యలు అర్థరహితం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 20 : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బోగస్ ఓట్లతో గెలిచారని కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపించడం అర్థం లేనిదని, ఇప్పటికైనా చవకబారు ఆరోపణలు మానుకోవాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బోగస్ ఓట్లతో బీఆర్ఎస్ గెలిచినట్లు ఆధారాలుంటే నిరూపించాలి తప్ప ఆరోపణలు చేయడం తగదన్నారు. ప్రజల ఆదరణతో పల్లా ఎమ్మెల్యేగా గెలిచారని స్పష్టం చేశారు. కొమ్మూరికి దమ్ముంటే స్థానిక దుర్గమ్మ గుడి వద్దకు రావాలని, అక్కడ ప్రమాణం చేద్దామని సవాల్ విసిరారు. నాయకులు పడిగెల కరుణాకర్‌రెడ్డి, గంధమల్ల నరేందర్ పాల్గొన్నారు.

రేపు ఉపాధిహామీపై ప్రజావేదిక

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 20: మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 22న ఉదయం 10గంటలకు ఉపాధి హామీ పథకంపై ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆవుల రాములు, ఏపీవో అంబాల మంజుల తెలిపారు. మంగళవారం వారు మాట్లాడారు. 1ఏప్రిల్ 2022 నుంచి 31మార్చి 2023 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ ఉంటుందన్నారు. దీనికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని వెల్లడించారు.

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న చంద్రశేఖర్

ఉపాధి హామీ పనులకు దరఖాస్తు చేయాలి

కొడకండ్ల, ఫిబ్రవరి 20 : ఉపాధి హామీ పనుల కోసం దరఖాస్తు చేసుకోవాలని అదనపు డీఆర్డీవో చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని గిర్నితండాలో ఫీడర్ చానల్ పనులను పరిశీలించి కూలీల హాజరు వివరాలు తెలుసుకున్నారు. ఆయన మట్లాడుతూ రోజుకు రూ.272 కూలి లభించేలా మార్కింగ్ ప్రకారం పనులు చేయాలని సూచించారు. నీలిబండ తండా, లక్ష్మక్కపల్లి, నర్సింగాపురం గ్రామాల్లో పర్యటించి ఎస్‌బీఎం మరుగుదొడ్ల నిర్మాణ వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో శేషాద్రి సూరి, ఏపీవో నరిగె కుమారస్వామి, ఏఈ భవానీ, ఏపీఎం సత్యనారాయణ, టీఏ యాకయ్య, పంచాయతీ కార్యదర్శి రమేశ్, కోల సందీప్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

కొడకండ్ల, ఫిబ్రవరి 20: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ చాగంటి శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ బాబురావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ నెల 28 నుంచి జరిగే ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, ధర్మేంద్ర, రాపోలు ప్రభాకర్ పాల్గొన్నారు.